# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 50 పేజీలు - 6 సోమవారం 13 జనవరి 2025


## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు

### - ఏ2గా విక్టరీ వెంకటేశ్

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12: డెక్కన్ కిచెన్ హోటల్ వివాదంలో సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్



కుటుంబంపై కేసు నమోదైంది. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో విక్టరీ వెంకటేశ్ ను ఎ2గా పేర్కొన్నారు. నందకుమార్ అనే వ్యక్తికి, దగ్గుబాటి కుటుంబానికి డెక్కన్ కిచెన్ హోటల్ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. 2022లో జిహెచ్ఎంసి సిబ్బంది, బౌన్సర్లతో కలిసి దగ్గుబాటి కుటుంబం ఈ హోటల్ ను కొంతమేర ధ్వంసం చేసింది. నందకుమార్ దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో ఆ స్థలంలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## తెలంగాణలో అన్ని పార్టీలు కలిసి పనిచేయాలి: సిఎం




తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12: కొంతమంది ప్రజా ప్రతినిధులు ఏ పార్టీలో ఉన్నామని కాకుండా పదవుల్లో ఉండాలను కుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిఎం.. యూనివర్సిటీలు ఉనికిని కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థుల పోరాటా లతోనే చాలా సమస్యలకు పరిష్కారం లభించి ందని తెలిపారు. పాలకపక్షం, ప్రతిపక్షం కలిస్తేనే ప్రభుత్వమని, గతంలో సభలో రెండు పక్షాలకు సరైన ప్రాధాన్యం ఉండేదన్నారు. కాలక్రమేణా ఆ స్ఫూర్తిని కోల్పోయామని, తమిళనాడులో అన్ని పార్టీలు ఒకటిగా పనిచేస్తాయని గుర్తు చేశారు. సమస్యలపై తెలంగాణలో కూడా అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## దేశ యువ జనాభా సత్తాకు ప్రధాని మోడీ ప్రశంస



- వారి సామర్థ్యంతో 2047 నాటికి అభివృద్ధి భారతం అవుతుంది
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ సదస్సులో ప్రధాని

తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 12: భారతదేశ యువ జనాభా సామర్థ్యాలు ఎటువంటివి అంటే అభివృద్ధి చెందిన దేశం కావడానికి అవి దోహదం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఉద్ఘాటించారు. ఢిల్లీలో 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, అభివృద్ధి చెందిన దేశం కావాలన్న భారత్ లక్ష్యాన్ని కష్టమైనదిగా కొంత మంది భావించవచ్చు కానీ అది అసాధ్యం కాదని అన్నారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తి దేశ ప్రతి అడుగును, విధానాన్ని, నిర్ణయాన్ని మార్గనిర్దేశకం చేస్తుంటే భారత్ అభివృద్ధి చెందిన దేశం కాకుండా ఏ శక్తీ అడ్డుకోజాలదని ఆయన అన్నారు. దేశ యువ జనాభా బలం, సంఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. 'ముందుకు సాగడానికి ఏ దేశానికైనా భారీ లక్ష్యాలు నిర్దేశించవలసి ఉంటుంది. ఇప్పుడు భారత్ ఇదే చేస్తోంది' అని మోడీ చెప్పారు.దేశం వివిధ రంగాల్లో గడువు కన్నా ముందే ఎన్నో లక్ష్యాలు సాధిస్తోందని ఆయన తెలిపారు. 2030 నాటికల్లా పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిళితం చేయాలని భారత్ లక్ష్యం నిర్దేశించుకున్నదని, ఆ టోగానే దేశం లక్ష్యం చేరుకుంటుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఒక్కటే దేశాన్ని ముందుకు తీసుకుపో జాలదని ప్రధాని అన్నారు. 'వికసిత్ భారత్' మోడీ ఒక్కరిదే కాదని, మీ అందరిదీ వివరాలు 2లో

## మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు..

- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు వార్నింగ్



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12: ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ప్రజలు తమను ప్రశ్నించకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. యాదాద్రిలో దాడులు చేస్తున్నవారిని పోలీసులే ప్రోత్సహిస్తు న్నట్లు కనిపిస్తుందని అన్నారు. సిద్దిపేట బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. హెూం మంత్రి, ముఖ్యమంత్రిగా ఉండి రేవంత్ రెడ్డి హింసాత్మక సంఘటనలను ప్రోత్సహిస్తే పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు.కౌశిక్ రెడ్డి, అల్లు అర్జున్ ఇళ్ల మీద దాడులు, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. ముఖ్య మంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్స హిస్తున్నట్లుగా ఉందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా పాలిస్తానని ప్రమాణం వివరాలు 2లో

## పాలమూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### - డిప్యూటీ సీఎం భట్టి



తొలి అక్షరం/తిమ్మాజిపేట,జనవరి 12: ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో రూ.3.45 కోట్లతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్‌స్టేషన్‌కు వివరాలు 2లో




## తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..!

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12: తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందని అన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచటంతో పాటు వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదు సాయం, వివరాలు 2లో

## ఢిల్లీలో బిజెపి గెలిస్తే మురికివాడలను కూల్చివేస్తుంది


- భూ సేకరణకే ఆ పార్టీ ప్రాధాన్యం ఇస్తోంది
- మురికివాడల వాసుల సంక్షేమం పట్టదు
- ఆప్ చీఫ్ కేజ్రీవాల్ ఆరోపణ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 12: ఢిల్లీలో రానున్న శాసనసభ ఎన్నికల్లో బిజెపి గెలిచి అధికారంలోకి వచ్చినట్లయితే నగరంలోని అన్ని మురికివాడలను కూల్చివేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం ఆరోపించారు. ఢిల్లీ మాజీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్ ఢిల్లీ షాకూర్ బస్తీ ప్రాంతంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, మురికి వాడల వాసుల సంక్షేమం కన్నా భూ సేకరణకే బిజెపి ప్రాధాన్యం ఇస్తోందని కూడా ఆరోపించారు. 'వారికి ముందు మీ వోట్లు, ఎన్నికల అనంతరం మీ భూమి కావాలి' అని కేజ్రీవాల్ బిజెపిని ప్రస్తావిస్తూ చెప్పారు.బిజెపి చేపట్టిన 'జహాఁ ఝుగ్గి వహాఁ మకాన్' (ఎక్కడ మురికివాడలు ఉంటే అక్కడ ఇళ్లు) అన్న పథకాన్ని కూడా ఆయన విమర్శిస్తూ, అది కంటితుడుపు అని అన్నారు. 'గడచిన ఐదు సంవత్సరాల్లో వారు మురికివాడల వాసుల కోసం కేవలం 4700 ఫ్లాట్లు నిర్మించారు' అని ఆయన చెప్పారు. మురికివాడల వాసుల అవసరాలను పరిగణించకుండానే ప్రస్తుతం వారి అధీనంలోని భూమిని స్వాధీనం చేసుకోవాలని బిజెపి యోచిస్తోందని కూడా కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ వెంట షాకూర్ బస్తీ నియోజకవర్గం ఆప్ అభ్యర్థి, పార్టీ సీనియర్ నేత సత్యేందర్ జైన్ ఉన్నారు.జైన్ నాలుగవ సారి ఈ సీటును తిరిగి గెలుచుకోవాలని వాంఛిస్తున్నారు. ఆయన 2013, 2015, 2020 సంవత్సరాల్లో ఎన్నికల్లో గెలిచారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు. 2020 ఎన్నికల్లో ఢిల్లీలోని 70 సీట్లలోకి 62 సీట్లను గెలుచుకున్న ఆప్ వరుసగా మూడవ విడత అధికారంపై కన్ను వేసింది.

## ఇస్రో స్పాడెక్స్ డాకింగ్ మిషన్‌లో కీలక ముందడుగు

- మూడు మీటర్ల దూరానికి ఉపగ్రహాలు
- డిసెంబర్ 30న ఇస్రో స్పాడెక్స్ ప్రయోగం
- కొనసాగుతున్న డాకింగ్ ప్రక్రియ
- డాకింగ్ విజయవంతమైతే ఆ సాంకేతికత కలిగిన నాలుగో దేశంగా భారత్
- భారత భావి ప్రయోగాలకు ఇది ఎంతో కీలకం



తొలి అక్షరం/బెంగళూరు,జనవరి 12: భవిష్యత్ ప్రయోగాల నిమిత్తం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ఉపగ్రహాల డాకింగ్ ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండింటినీ విజయవంతంగా మూడు మీటర్ల దూరానికి తీసుకువచ్చారు. డేటా విశ్లేషణ అనంతరం డాకింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. డిసెంబర్ 30న ఈ మిషన్‌ను ఇస్రో లాంచ్ చేసింది. చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడమే దీని లక్ష్యం. ఈ ప్రయోగం విజయవంతం అయినట్లయితే డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది. ప్రస్తుతం ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనా వద్ద ఉంది. చంద్రునిపై నమూనాలు సేకరించి భూమిపైకి తీసుకురావడం, అంతరిక్షంలో భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు, 2040 నాటికి చంద్రునిపైకి మనుషులను పంపడం వంటి లక్ష్యాలకు ఈ ప్రయోగం ఎంతో కీలకం. ప్రస్తుతం డాకింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

## మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం..!

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:తెలంగాణ సమాచార, ప్రసారాలు, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం రాత్రి వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద మంత్రి ప్రయాణిస్తున్నకారు టైర్లు రెండు పేలిపోయాయి. దీంతో కారు అదుపు తప్పినా, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో మంత్రి పొంగులేటికి ప్రమాదం తప్పింది. ఈ ఘటన తర్వాత మంత్రి పొంగులేటి ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మం నగరానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య కూడా ఉన్నారు.



# దేశ యువ జనాభా సత్తాకు ప్రధాని మోడీ ప్రశంస

(మొదటి పేజీ తరువాయి)

అని ఈ సదస్సు కోసం దేశం అంతటి నుంచి వచ్చిన యువజనులతో ఆయన చెప్పారు. వారి అభిప్రాయాలు దేశ విధానాల్లో భాగం అవుతాయని, దేశానికి దిశ సూచిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆశావహ లక్షాల సాధనకు దేశంలోని ప్రతి పౌరుని క్రియాశీలక భాగస్వామ్యం, సంఘటిత కృషి అవసరమని ఆయన సూచించారు. భారీ లక్షాలు నిర్దేశించుకుని, వాటి దిశగా చిత్తశుద్ధితో కృషి చేయవలసిన ఆవశ్యకత గురించి చెప్పడానికి ప్రధాని మోడీ 1930 దశకంలో ఆర్థిక సంక్షోభం దరిమిలా యుఎస్ ఉత్థానాన్ని, మౌలిక సౌకర్యాలు లేని వెనుకబడిన ప్రాంతం నుంచి ప్రధాన ఆర్థిక శక్తిగా సింగపూర్ వృద్ధి చెందడాన్ని ఉటంకించారు.భారత్ ఏ విధంగా బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా మారిందీ, కొవిడ్ వైరస్‌కు వ్యతిరేకంగా వ్యాక్సిన్లను ఉత్పత్తి చేసి, తన జనాభాకు టీకాలు వేసిందీ ప్రధాని మోడీ వివరించారు. 2047 వరకు 25 సంవత్సరాలు భారత్‌కు అమృత్ కాలం అని మోడీ స్పష్టం చేస్తూ, యువ జనాభా వికసిత్ భారత్ కలను సాఫల్యం చేస్తుందని తనకు పూర్తి నమ్మకం ఉందని తెలియజేశారు. ఆకస్మిక పరివర్తనకు ఇదే తగిన సమయం అని ఆయన అన్నారు. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌ను నిర్వహించాలని కూడా దేశం ఆశిస్తోందని, పూర్తి అంకితభావంతో ఆ దిశగా కృషి చేస్తోందని ఆయన చెప్పారు. స్వామి వివేకానందకు యువ తరంపై అపార విశ్వాసం ఉందని, అన్ని సమస్యలకు యువజనులు పరిష్కారాలు కనుగొనగలరని అన్నారని ఆయన తెలియజేశారు. తనకు ఆయన మాటలపై సంపూర్ణ విశ్వాసం, 'గుడ్డి నమ్మకం' ఉన్నాయని మోడీ చెప్పారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన జయంతిని జాతీయ యువజనోత్సవంగా పాటిస్తున్నారు. భారత అభివృద్ధిలో అధిక వృద్ధి పాత్ర గురించి మోడీ నొక్కిచెబుతూ, వివిధ రంగాల్లో దేశ సామర్థ్యం, బడ్జెట్ ఆర్థికవ్యవస్థ వృద్ధితో ఎలా వృద్ధిచెందాయో తెలియజేశారు. మౌలిక వసతుల కోసం బడ్జెట్ పది సంవత్సరాల్లో ఆరింతలు అయిందని ఆయన తెలిపారు. భారత ఆర్థికవ్యవస్థ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కావడానికి ముందుకు సాగుతోందని ప్రధాని స్పష్టం చేస్తూ, వచ్చే దశాబ్దం నాటికి అది 10 ట్రిలియన్ డాలర్లను అధిగమిస్తుందని సూచించారు.

# పాలమూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎంపీ మల్లు రవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు అభివృద్ధికి రానున్న ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు.ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని కూడా అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా కృష్ణానీటిలో ప్రతిచుక్కను ఒడిసిపట్టి తాగునీటితోపాటు 12లక్షల ఎరకాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు..

(మొదటి పేజీ తరువాయి)

చేసి, అందుకు విరుద్ధంగా రేవంత్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ గూండాలు బరితెగించి దాడులు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని అన్నారు. మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరించి.. విపక్ష నేతల అరెస్టు చుట్టే పోలీసుల్ని తిప్పడంతో రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగిందని తెలిపారు. 23 శాతం క్రైం రేట్ పెరిగిందని.. మతకలహాలు కూడా పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాడుల సంస్కృతి మార్చుకుంటే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్రపతి పాలన పెట్టి అయినా రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్‌లో ఎందుకు చేరారు.. పోచారంను నిలదీసిన ఎమ్మెల్సీ కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైనా ఆ పార్టీలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చేరారో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బాన్సువాడలో పర్యటించిన కవిత మీడియాతో మాట్లాడుతూ కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని ఆరోపించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గానికి ఏడాదికి రూ.1000 కోట్ల చొప్పున అప్పటి సీఎం కేసీఆర్ రూ.10,000 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడకు ఏడాదికి రూ.1000 కోట్లు తీసుకురాగలుగుతారా ? అని ప్రశ్నించారు.రైతు భరోసా సాయం విషయంలో మాట మార్చిన కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు ? అని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ప్రజలకు పనికిరాని పార్టీలోకి మారుడు ఎందుకు ? అని నిలదీశారు. కొంతమంది నాయకులు పార్టీ మారినా బీఆర్ఎస్‌తోనే ప్రజలు, కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బాన్సువాడతోపాటు తెలంగాణ వ్యాప్తంగా గులాబీ జెండా




ఎగరేద్దాం అని ఆమె పిలుపునిచ్చారు.రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలు ఇస్తున్నారని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. రైతుల కోసం కేసీఆర్ పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మహిళలకు, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని చెప్పారు.ఆటో డ్రైవర్లకు ఏడాదికి ఇస్తామన్న రూ.12 వేలను వెంటనే చెల్లించాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నదని అన్నారు. గత ఏడాది కాలంలో ఒక్క ప్రాజెక్టులో కూడా తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆరోపించారు. గురు కులాల్లో తిండి సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనేక ప్రభుత్వ గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.**మాజీ ఎంపీ మందా మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం..** నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగర్ కర్నూల్ నుంచి నాలుగు సార్లు లోక్ సభకు ఎన్నికయ్యి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. జగన్నాథం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..!

(మొదటి పేజీ తరువాయి)

ఆహార భద్రతను అందించే కొత్త రేషన్ కార్డులు, గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు.ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది తన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయంతో పాటు ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగాలన్నింటా తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు: మంత్రి పొన్నం ప్రభాకర్..

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర బి సి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదరాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు అధికారుల మంత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి 10వ తేదిన జిల్లా కలెక్టర్లు రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 4 పథకాల ప్రారంభోత్సవానికి సంబంధించి సమీక్షా సమావేశం ముఖ్యమంత్రి నిర్వహించారన్నారు. హైదారాబాద్ కి సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ఈ రెండు పథకాలు హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలో లేనందున మిగతా రెండు కార్యక్రమాలు రేషన్ కార్డులు పంపిణీ ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నామన్నారు. ప్రతి లబ్ధిదారులకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా సర్వే ఎంపిక జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి జరిగేలా ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేసుకున్నా సర్వే అనంతరం కూడా అధికారులకు సమాచారం ఇవ్వచ్చన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ప్రభుత్వం అర్హులందరికీ న్యాయం చేస్తుందన్నారు. ప్రజలు రాజకీయ ప్రలోభాలుకు గురికావద్దన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు నిరుపేదలకు అందించేందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకుందన్నారు. రేషన్ కార్డులు ఇవ్వడానికి కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని చెప్పారు. అన్ని ఉమ్మడి జిల్లాలో ఇన్చార్జి మంత్రులు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈరోజు హైదరాబాద్ జిల్లా సమావేశం జరిగిందన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులతో సమావేశం జరిగింది. వారి సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైతే



ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుం టున్నాం. ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలన్నారు. 16-20వ తేది మధ్య ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుంది. ఫీల్డ్ వెరిఫికేషన్ తరువాత వచ్చిన జాబితా జనవరి 20-24 మధ్య వార్డుల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేస్తారు. 21-25 మధ్య డేటా ఎంట్రీ పూర్తిచేసి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం కేటాయించింది.26 నుండి కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రకటన ఉంటుంది. హైదరాబాద్ లో స్వంత స్థలం ఉండి ఇళ్లు లేని వారికి 50 శాతం అప్లికేషన్ లు వచ్చాయి. ఇంకా సర్వే త్వరలో పూర్తి చేసిన తర్వాత అర్హత గల లబ్ధిదారుల జాబితా తెలుస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ 10 లక్షల 70 వేల 463 దరఖాస్తులు ప్రజాపాలనలో రాగా అందులో 50 శాతం సర్వే చేయగా అందులో ఇంటి స్థలం ఉన్నవారు 9,913 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. అయినప్పటికీ హైదరాబాద్‌లో స్థలం అంశం ప్రత్యేకమైనదని అందుకు నిరుపేదలకు మంచి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాప్రతినిధులు సూచన మేరకు మల్టీ స్టోర్ కట్టడానికి లేదా స్లమ్స్ డెవలప్ చేసి ఇల్లు నిర్మించేలా యాక్షన్ ప్లాన్ తీసుకు న్నాం. హైదరాబాద్‌లో ఇళ్ల సమస్య పరిష్కారం చేస్తంముఖ్యమంత్రి ప్రభుత్వం ఇళ్ల పై ఒక నిర్ణయం తీసుకుంటుంది. హైదరాబాద్ ప్రజలకు ఎక్కడ అన్యాయం జరగనివ్వం. మైగ్రేషన్ అయిన వారికి ఇళ్లు రేషన్ ఇవ్వాలి. ఈ విషయంలో ప్రజలు సహకరించాలి.. జీరో టూ క్రైటీరియ ఉంటుందన్నారు.వార్డుల వారీగా ఈ ప్రక్రియ జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు న్యాయం జరగాలని పేద ప్రజల సొంతింటి కళ నిజం చేయాలని ప్రజలు స్వచ్ఛందంగా సానుకూలంగా ఈ ప్రక్రియను ప్రజలు విజయవంతం చేయాలి .ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ప్రజల సహకారం కావాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, 2 లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షలకు పెంచాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చాం. డైట్ చార్జీలు పెంచాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇప్పుడు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూంలు పూర్తి చేస్తామన్నారు.విలేఖరుల సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అణుదీప్ దురుషెట్టి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం..

## - కరీంనగర్ కలెక్టరేట్‌లో రసాభాసగా ముగిసిన సమీక్షా సమావేశం

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి 12:** కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. రైతుల పక్షాన ప్రశ్నించినందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లారు.ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చ జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఆయన్ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు.కాగా, బయటకు వచ్చిన అనంతరం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు.



# మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మందా జగన్నాథం హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. మందా జగన్నాథం నాగర్ కర్నూలు లోక్ సభ స్థానం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచారు. మందా జగన్నాథం ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగానూ సేవలందించారు. మందా జగన్నాథం 1951 మే 22న జన్మించారు. ఆయన 1996, 1999, 2004, 2009లో ఎంపీగా గెలిచారు. మూడు సార్లు టీడీపీ తరఫున లోక్ సభలో అడుగుపెట్టిన ఆయన 2009లో కాంగ్రెస్




తరఫున నెగ్గారు. ఇటీవల లోక్ సభ ఎన్నికల ముందు బీఎస్పీలో చేరారు. మందా జగన్నాథం మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. నాగర్ కర్నూలు ఎంపీగా, సామాజిక తెలంగాణ ఉద్యమకారుడిగా మందా జగన్నాథం కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నానని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. అటు, మందా జగన్నాథం మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం తెలియజేశారు. మందా జగన్నాథం రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. పేద కుటుంబం నుంచి వచ్చి పెద్ద చదువులు చదివారని, తెలుగుదేశం పార్టీ తరఫున మూడు సార్లు ఎంపీగా గెలిచారని చంద్రబాబు వెల్లడించారు. ఈ విషాద సమయంలో మందా జగన్నాథం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వివరించారు.

# ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 12:** మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదివారం నోటు పుస్తకాలు పెన్నులు మిఠాయిలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ మాట్లాడుతూ దేశానికి సోనియాగాంధీ కుటుంబం ఎంతో అవసరమని విద్యార్థులు యువకులు చదువుతూనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని ప్రియాంక గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ మండల సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి దొమాల యాదగిరి గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ మండల కార్యదర్శి ఉపేందర్ గౌడ్ మండల సహాయ కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుణహరి కృష్ణమాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నిక



**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 12:** మహబూబాబాద్ జిల్లాలో పివిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఈరోజు (ఆదివారం )జరిగిన తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ శర్మ ఆధ్వర్యం లో ఎన్నికలు జరుగగా జిల్లా బ్రాహ్మణ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుణహరి కృష్ణమాచార్యుల ఏకగ్రీవంగా ఎన్నిక చేయటం జరిగింది. ముఖ్య అతిధిగా డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ పాల్గొన్నారుఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్రం బ్రాహ్మణ మిత్రులు వందల సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 12:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారి పల్లి యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వివేకానంద స్వామి వారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్ మరియు యువసేన యూత్ ఉపాధ్యక్షులు మలిశెట్టి మహేష్ పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు బొల్లు సంపత్ మైదం యాకన్న మార్క్ నరేష్ మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మామిడి శోభన్ బాబు మలిశెట్టి శోభన్ మెట్టు అశోక్ మలిశెట్టి శివరాజ్ మెట్టు వీరేందర్ మామిడి ప్రదీప్ కోరుకొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి పండుగ

**తొలి అక్షరం/మంథని:జనవరి 12:** సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి పండుగ అని టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎం డి జమీల్ అహ్మద్, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత ఎండి కాజా మొయినుద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ముందస్తుగా తెలంగాణ పట్టణ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు వారు తెలిపారు. సంక్రాంతి పండుగ విశిష్టతను వారు తెలియజేశారు..

# అరుణాచలేశ్వర స్వామి ఆశీస్సులు అందరి మీద ఉండాలి

- తమిళనాడు లో తిరువన్నమలై అరుణాచలేశ్వర స్వామి దర్శనానికి మరియు మకర జ్యోతి పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణకి బయలుదేరిన తొర్రూర్ దాట్ల దంతాలపల్లి నుంచి బయలుదేరిన శివ స్వాములు
- గురుస్వామి నర్కుటి అబ్బ స్వామి ఆధ్వర్యంలో...

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 12:** అరుణాచలేశ్వర స్వామి ఆశీస్సులు అందరి మీద ఉండాలి అని గురుస్వామి నర్కుటి అబ్బ స్వామి అన్నారు.ఆదివారం దాట్ల తొర్రూర్ దంతాలపల్లి నుంచి గురుస్వామి నర్కుటి అబ్బస్వామి ఆధ్వర్యంలో 45 మంది శివ స్వాములు తమిళనాడు లో తిరువన్నమలై అరుణాచలేశ్వర స్వామి దర్శనానికి మరియు మకర జ్యోతి పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణకి బయలుదేరారు.నర్కుటి అబ్బ స్వామి తోపాటు నర్కుటి లక్ష్మీపతి తూర్పాటి శివ గోపాల్ తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 2025 జనవరి నెలలో 10 తేదీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దాట్ల తొర్రూర్ దంతాలపల్లి నుంచి అధిక సంఖ్యలో శివ మాల మండల దీక్ష ధరించడం చాలా సంతోషం దగ్గ విషయం ఇలాగే ప్రతి సంవత్సరం శివ స్వాములు అధిక సంఖ్యలో మాలలు వెయ్యాలి శివయ్య కృప అందరి మీద ఉండాలని భగవంతుని కోరడం జరిగింది. తమిళనాడు తిరువన్నమలై అరుణాచలేశ్వర స్వామి దర్శించుకోవడం వల్ల మంచి ఫలితాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దాట్ల తొర్రూర్ దంతాలపల్లి శివ స్వాములు పాల్గొన్నారు.




# పర్యావరణానికి ఎంతో మేలు

- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్
- మరిపెడ మండల కేంద్రంలో ఎడిఎంఎస్ విద్యుత్ చార్జింగ్ బైక్ ల షోరూం ప్రారంభం




**తొలి అక్షరం/మరిపెడ,జనవరి 12:** విద్యుత్ వాహనాల కొనుగోలు ద్వారా ఎంతో మేలు జరుగుతుంది అన్నారు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఆదివారం నాడు డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండల కేంద్రంలోస్టార్ ఏజెన్సీ యజమాని షేక్ రహీముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడిఎంఎస్ విద్యుత్ ఛార్జింగ్ ద్విచక్ర వాహనాల షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు వాహన వినియోగధారులను భయపెడుతున్నాయి, కావున విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే వాహనాలు కొనుగోలు చేయడం వలన పర్యావరణ హితముతో పాటు ఆర్థిక లాభం కూడా చేకూర్తుందని అన్నారు,విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తి మినహాయింపు ఇవ్వడమైనది, ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసి పర్యావరణహితానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధశిరి అంబరీష, మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూగులోత్ రవి నాయక్,మహమ్మద్ అప్సర్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, షేక్ అష్ఘల్, తొమ్మిదవ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ జానీ,పాషా,కారంపుడి ఉపేందర్ అలవాల ఉపేందర్ మండల యూత్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా, సాజీద్ ఎండీ, బయ్య లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గురువులకు వందనం..మేము మీమ్ములను మర్వం ఎనాడు..!!

- 2000-01 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..
- 24 ఏండ్ల మధుర స్మృతులను నెమరు వేసుకున్న విద్యార్థులు
- విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి గురువుల సూచన..





**తొలి అక్షరం/నెల్లికుదురు, జనవరి 12:** 2000-01 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమకు తాము మర్చిపోయే విధంగా చదువుకున్న రోజుల్లో పాఠశాలలో తరగతి గదుల్లో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనాడు బోధించిన ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకుంటూ మేము మర్వం మిమ్ములను ఎన్నడూ అంటూ గురువులకు వందనం లాంటి కార్యక్రమంలో గురువులను సత్కరించి పూలమాలతో పూజించారు.ఆదివారం నెల్లికుదురు మండలం మునిగలవీడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు,పాఠశాల ఆవరణలో జరిగిన "పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురుపూజోత్సవం"ను రంగ రంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన 2000-01 పదవ తరగతి చెందిన విద్యార్థులు ఒక్క దగ్గర చేరి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, వారు ఎదిగిన రీతిని పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల, విద్యార్థుల అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకుంటూ గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాడు పాఠాలు నేర్పిన గురువులు శిష్యులు ఉన్నత స్థాయిలో స్థిరపడిన విధానంను చూసి ఉపా ధ్యాయులు మురిసిపోయారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తులను పరిచయం చేసుకుంటూ ఆద్యాంతం చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మీరు చెప్పిన పాఠాలతో మేము ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలియజేశారు.ఈ 2000-01 ఎస్ ఎస్ సి బ్యాచ్ వారిని ఉన్నత స్థాయికి ఎదగాలని సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రామారావు,రామానుజ చార్యులు,వీరమల్లు, యాకుబ్ రెడ్డి,రమేష్ ,జ్యోతి,సునీత, సుందరాచార్యులు, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, డాక్టర్ కళాధర్ రాజు, ఎస్ఎంసి కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు శ్రీనివాస్ శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు ఎదునూరి నగేష్,చట్ల వెంకన్న,బిర్రు రామచంద్రు, రమేష్,రవి,కవిత,మల్లేష్,యాకన్న,వెంకన్న,కవిత, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 12:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్లో పూర్వ విద్యార్థులు 2009 -10 బ్యాచ్ 15 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా కలుసుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యను అందించి స్వర్గస్తులైన నోముల నాగేశ్వరరావు మాసిరెడ్డి సూరయ్య, బైరు సోమనాథ్ ,వేనవగండ్ల మురళీమోహన్, సట్ల సురేష్ లకు నివాళులర్పించారు.పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తులను పరిచయం చేసుకుంటూ ఆధ్యాంతం చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మీరు చెప్పిన పాఠాలతో మేము ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలియజేశారు .విజ్ఞాన్ హై స్కూల్ వ్యవస్థాపకులు శ్రీ కన్న చిన్న సాంబయ్య సారు అప్పటి పరిస్థితులను విద్యార్థులతో పంచుకున్నారు. విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ మరియు కరస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ 2009 - 10 ఎస్ ఎస్ ఎస్సి బ్యాచ్ వారిని ఉన్నత స్థాయికి ఎదగాలని సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్, పప్పుల వెంకన్న, నేలకొండ భాస్కరాచారి ,గుండ్లపల్లి రవీందర్, వెనగండ్ల చంద్రమోహన్, నరేష్, రవి విద్యార్థులు గంజి సందీప్ రెడ్డి, దుంపల సందీప్, గుండ్లపల్లి శ్రీనివాస్, పడాల సురేష్, అమరేందర్ ,శ్రీశైలం ,రవి, కొమ్ము శేషి కుమార్, శ్రీకాంత్, అడ్డూరి రాజు ,గుండ్ల హరీష్ ,భరత్, చింతల రాజు , శ్రీ లక్ష్మి, రమ్య, రాధిక, అనూష, మౌనిక, శ్రావణి, సౌమ్య పలువురు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

- కురుమకుల సంఘం భవన నిర్మాణానికి 20 లక్షలు మంజూరు
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ



**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి 12:** నర్సంపేట పట్టణంలోని కురుమ కులసంఘం భవన నిర్మాణానికి రూ 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిహామీఇచ్చారు.నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం భాద్యులు తమకు నియోజకవర్గ స్థాయిలో కుల సంఘం భవనం లేదని,భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మీరు ఐక్యమై స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటే రూ 20 లక్షలతో భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి,బీరప్ప కురుమ కుల సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి, కార్యదర్శి కంకల రాజు కుమార్,కోశాధికారి అల్లి రవి,డివిజన్ భాద్యులు కోరె సుధాకర్,కంచు రాజు,కంచు రవి,కొమ్మ కిరణ్,అమ్మ కిరణ్,చీర వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని బాటలో పయనిద్దాం

- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జయంతి కార్యక్రమం

**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జనవరి12:** నేటి యువత,విద్యార్థులు కచ్చితంగా స్వామి వివేకానందుని బాటలో ప్రయాణం చేయాలని కోరారు న్యూ పవర్ కుంగ్ ఫు కోచ్ మాస్టర్ అహ్మద్ ఖాన్..స్వామి వివేకానందుని 162వ జయంతి సందర్భంగా ఫరూక్ నగర్ పట్టణంలో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి వివేకానంద జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో అహ్మద్ మాస్టర్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# పండగపూట.. ధరల మంట







- బగ్గుబంటున్న నూనె ధరలు
- కొనలేనిపరిస్థితులలోపేద ప్రజలు?
- వామ్మో నూనె ఇంత ధరల?
- మార్కెట్‌కి వెళ్తే కనీసం వెయ్యి రూపాయలకు కవర్ కూడా నిండడం లేదు?

**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 12:** పండగపూట నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. సంక్రాంతి అంటేనే పిండి వంటలు గుర్తొస్తాయి. పండుగపూట ఏ వస్తువు ముట్టుకున్నా ధరలు మండుటుండడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారాయి. సరుకులు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి పండుగ పిండి వంటల సంప్రదాయాన్ని వదులుకోలేక తక్కువ మొత్తంలో పిండి వంటలను చేసుకుంటున్నారు. **పప్పులు, నువ్వుల ధరలు?...** పిండి వంటలకు ఉపయోగించే వస్తువుల ధరలు పెరిగిపోయాయి. శెనగపప్పు కిలో రూ.100, కందిపప్పు రూ.165, మినపపప్పు రూ.160, పెసరపప్పు రూ.130 చొప్పున ధరలు పలుకుతున్నాయి. సకినాలు, గారెల్లో వాడే నువ్వులు రూ.220 పల్లీలు రూ.140 అరిసెలకు ఉపయోగించే బెల్లం రూ.90ధర పలుకుతుండడంతో కొనుగోళ్లు తగ్గించుకున్నారు.**మరుగుతున్న వంట నూనె?...** ఏ వంటైనా నూనెతోనే మొదలవుతోంది. అలాంటిది సంక్రాంతి పండుగ సందర్భంగా పిండి వంటలకు ఎక్కువగా నూనెనే ఉపయోగించాల్సి ఉంటుంది. పేదవాళ్ల నుంచి ధనికుల వరకు అందరూ వాడే నూనెలు బ్రాండెడ్ మినహా అంతా సమానమే. ప్రస్తుతం పండుగల సందర్భంగా నూనె ధర సల సల మరుగుతోంది. పల్లి నూనె కిలో రూ.190 ఉండగా సన్‌ఫ్లవర్ నూనె రూ.150, పామాయిల్ రూ.130 నుంచి రూ.140 వరకు పెరిగింది. లోకల్ కంపెనీల నూనెలు పది నుండి 20 రూపాయల వరకు పెంచారు. నూనెలు అంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.**తగ్గని వెల్లుల్లి ఘాటు...** వెల్లుల్లి, ఉల్లి ఘాటు తగ్గడం లేదు. వెలుల్లి కిలో రూ. 280 నుంచి 320 వరకు ధర పలుకుతోంది. ఉల్లి ధర తెల్లరకం కిలో రూ.40, ఎర్ర రకం రూ.35 చొప్పున విక్రయిస్తున్నారు.ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.**ఘుమఘుమలాడుతున్న పిండి వంటలు...** జిల్లాలోని ప్రతీ ఇంటా సంక్రాంతి ప్రత్యేక వంటకాలతో ఘుమఘుమలాడుతున్నాయి. సంప్రదాయ పండుగల్లో సంక్రాంతి సంబరాలను తెస్తుంది. పిండి వంటలకు ప్రత్యేకం. చిన్న పెద్ద తేడా లేకుండా సకినాలు, గారెలు, అరిసెలు, ఇలా ఎన్నో ఇష్టపడి తింటారు. బియ్యపు పిండి ప్రధాన ముడిసరుకుగా కరకరలాడే సకినాలు ముఖ్యమైనవి. వీటితోపాటు గారెలు, అరిసెలు, గరిజలు, మురుకులు, చేగోడిలు, లడ్డూలు, పూస, చెక్కెర పల్లీలు, ఇలా ఎన్నో పిండివంటల తయారీ మహిళలు బిజీగా ఉన్నారు.నిత్యవసర వస్తువులు పెరగడంలో పలు గ్రామాల షాపులలో వెలవెలబోతున్న కిరాణం షాపులు రేట్లు పెరగడంతో పేద మధ్య తరగతి ప్రజలు కొనలేక ఇళ్లలో ఉంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి నిత్యవసర వస్తువులు తగ్గించాలని మండల మహిళలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఘనంగా వివేకానందుడి జయంతి వేడుకలు



**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 12:** మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామంలో వివేకానందుడి 162 వ జయంతి వేడుకల సందర్భంగా వివేకనంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సంబాగ్ అభియాన్ ప్రముఖ్ వెంకన్న, తొర్రూర్ మండల్ సంచి ప్రముఖ్ శ్రీనివాస్, మాతాజీ ముత్తినేని సత్తమ్మ, నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, తెలంగాణ యూత్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి కిరణ్ చారి, చి చిలుసాని మల్లేష్, కేశబోయిన శ్రీనివాస్, బొల్లు గంగూలీ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణవాస్తవ్యులు పోరండ్ల రాజు మరణించగా కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,పోరండ్ల రాజు అనారోగ్యం తో మరణించగా మృతదేహని కి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఈ కార్యక్రమం లో నెక్కొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, పెద్ద కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరండ్ల రాంచందర్,నెక్కొండ కాంగ్రెస్ నాయకులు రామరాపు రాము,లైశెట్టి వినయ్ తదితరులు మృతుని కుటుంబాన్నికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# బిల్డింగ్ రంగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి




**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 12:** ఇనుగుర్తి మండల కేంద్రంలో బిల్డింగ్ రంగం గ్రామ అధ్యక్షులు దుంపల రాజయ్య అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధ కార్మిక సంఘ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక రంగంలో మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నిర్మాణ రంగంలోని కార్మికుల పెండింగ్ లో ఉన్న మ్యారేజ్ గిఫ్ట్, మేటర్నరీ, మరియు డెత్ క్లైములు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని అన్నారు. అర్హులైన కార్మికులందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలన్నారు. అదేవిధంగా బిల్లింగ్ రంగంలో పనిచేసి 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పింఛన్లు ఇవ్వాలని మ్యారేజ్ గిఫ్ట్ 50,000కు పెంచాలని, నార్మల్ డెత్ కు రెండు రూలక్షల 50 వేలు ఇవ్వాలని, యాక్సిడెంట్ లో చనిపోయిన కార్మికులకు రూ. 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని , బిల్డింగ్ రంగం సంక్షేమ బోర్డులో నిధులను దారి మళ్లించకుండా బిల్డింగ్ రంగం కార్మికులకే కేటాయించాలని పెండింగ్లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకన్న పేశెట్టి ఉప్పలయ్య సుంకరి జెన్నయ మిట్టపల్లి హరీష్ ఎస్కే అమీర్ వేముల బిక్షపతి నాగేల్లి మురళి చొప్పరి రమేష్ మరియు కెవిపిఎస్ మండల నాయకులు సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి అధికారికంగా సెలవు ప్రకటించాలి

- వరంగల్ జిల్లా( లైవ్) లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవం సమాజ సంస్కర్త, ధార్మికత నాయకుడైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న, ప్రభుత్వం అధికారికంగా సెలవు రోజు గా నిర్వహించాలని, వరంగల్ జిల్లా లైవ్ (లంబాడ ఐక్య వేదిక) అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ కేవలం బంజార సమాజానికే కాకుండా మొత్తం హిందూ ధర్మానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అహింసను ప్రాతిపదికగా తీసుకొని హింసను, విడనాడాలని మత్తు పానీయాలను, ధూమపానము శాపమని హెచ్చరించారు. కుల మత, వర్ణ, విభజనలను, నిర్మూలించి సమ సమాజ స్థాపనకు,సమానత్వానికి కృషి చేశారని కొనియాడారు. బంజారాల,గిరిజనుల సంచార జీవనశైలిని స్థిరీకరించి, వ్యవస్థీకృత జీవన విధానాన్ని ప్రవేశపె ట్టారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు, సిద్ధాంతాలు, నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని ఆయన జయంతి రోజును సెలవు రోజుగా ప్రకటించాలని మాలో దేవేందర్ నాయక్ జాదవ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఉత్సవం గిరిజనుల ఆత్మ గౌరవాన్ని, పెంపొందించేలా, సమాజంలోని ప్రతి వర్గానికి సేవాలాల్ మహారాజ్ యొక్క ఆధ్యాత్మిక సామాజిక విశిష్టతను చాటిచెప్పుతుందనీ, ఉపయోగపడుతుందనీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మాలోత్ వెంకన్న నాయక్ జాదవ్,అదేవిధంగా మామిడి తోట తండా మాజీ సర్పంచ్ మాలోత్ సరోజ – వెంకట్, మాలోత్ శివలాల్, నెహ్రూ, భూక్య నరేష్, గ్రీన్ చిల్లి రమేష్ , భూక్య సురేష్, వీరన్న, తదితరు బంజారా మిత్రులు పాల్గొనడం జరిగింది.

## దుర్గమ్మను దర్శించుకున్న యాదాద్రి జిల్లా విద్యాధికారి



**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 12:** ఏడుపాయల వన దుర్గ భవాని మాతను ఆదివారం యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కంగుల సత్యనారాయణ సకుటుంబ సమేతంగా దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# పిల్లలపై" ఓ లుక్" వెయ్యండి ప్లీజ్..!!

- వాళ్ళ భవిష్యత్తు కంటే మీకు ఎక్కువేంటో ఒక్కసారి ఆలోచించండి..
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**తొలి అక్షరం/నెల్లికుదురు, జనవరి12:** పిల్లల పై ఓ లుక్ వెయ్యవల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులకు ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఐపిఎస్ సూచించారు.మీ పిల్లల కన్నా వారి భవిష్యత్తు కన్నా, మీకు ఎక్కువేంటో తల్లిదండ్రులు ఆలోచించాలని ఎంత పనిలో ఉన్నా సరే మీ పిల్లలపై శ్రద్ధ వహించాలన్నారు. మీరు పడుతున్న కష్టమంతా మీ బిడ్డల భవిష్యత్తు కోసమే కదానని పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని,ఈత నేర్పించాల్సిన అవసరమైతే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లాలన్నారు.మైనర్ లను బైక్ నడపమని ఎప్పుడూ చెప్పొద్దని,పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పాఠశాల స్థాయి,జూనియర్ కళాశాల స్థాయి పిల్లలకు మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు ఇవ్వవద్దని.ఒకవేళ ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే వారు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని,పిల్లలను ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉంచడం వల్ల అనేక అనర్థాలకు బాటలు పడుతాయన్నారు.స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు వెళ్ళనియ్యవద్దని,ఎవరో తిరుగుతున్నారు,ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నారో కాస్త కనిపెడుతూ ఉండవలసిన అవసరం ఉందని,ఇంట్లో పెద్దలతో, మీ బందువులతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడలన్నారు. సెలవుల సమయంలో మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలన్నారు. ఖాళీగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం, యోగా, యుద్ధవిద్యలు) అవసరమైన శిక్షణ ఇప్పించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని,చేతులు కాలి పోయాక ఆకులు పట్టుకోవడం కాదని మీరు చేయగలిగిన ప్రయత్నాన్ని, చూపాల్సిన శ్రద్ధ ను ముందే చూపలన్నారు. పసితనంలో మీ పిల్లలు తప్పటడుగులు వేసినప్పుడు చేయిపట్టుకుని నడిపించినట్లుగా పెరుగుతున్న వయస్సులోనూ వారు తప్పటడుగులు వేయకుండా మీ బిడ్డలకు తల్లిదండ్రులుగా మీరే దారి చూపలన్నారు.పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చి దిద్ది సమాజానికి అందించవలసిన అవసరం ఉందని అన్నారు.



## స్వామి వివేకానంద 152వ జయంతి వేడుకలు...

**తొలి అక్షరం/పెద్దపల్లి, 12జనవరి:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కూనారం రోడ్డు లో స్వామి వివేకానంద 152 వ జయంతి వేడుకలుజేఎన్టీయూహెచ్,జేఏసీ స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి, కోమటిపల్లి రాజేందర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ యువత మేల్కొండి మీ లక్ష్యాన్ని సాధించేవరకు ఆగకండి ,మీరు జీవించి ఉన్నంతకాలం నేర్చుకుంటూనే ఉండండి ,అనుభవమే ప్రపంచంలో మీకు ఉత్తమ గురువు, అని స్వామి వివేకానంద వ్యాఖ్యలను గుర్తు చేశారు.ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, కేశవులు,బండి మహేందర్,దాసరి సతీష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మినీ స్టేడియంలో షా క్రికెట్ కప్-2025 ప్రారంభం

**• క్రీడలకు నా సంపూర్ణ సహకారం అందిస్తా: ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి12:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని మినీ స్టేడియంలో షా క్రికెట్ కప్ -2025 టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి లతో కలసి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటమి అనేది సహజమని ఓటమి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందని గ్రహించాలని అన్నారు.ఎవరు గెలిచినా, ఓడినా స్నేహపూరితమైన ఆటలు ఆడాలని, మీరు ప్రతి ఆట తర్వాత మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకోవడం ఎలాగో నేర్చుకుంటే మంచిదని అభిప్రాయపడ్డారు.మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా, మంచి అలవాట్లు మెరుగుపరుచుకొని తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, ఉన్నారు.ఈ సందర్భంగా షా క్రికెట్ కప్ -2025 టోర్నమెంట్ స్పాన్సర్ ఎండి.బషీర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కృష్ణారెడ్డి, శివశంకర్ గౌడ్,తిరుపతి రెడ్డి, సర్వర్ పాషా, బాలరాజ్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,డంగు శ్రీనివాస్, మొహమ్మద్ ఇబ్రహీం,మహబూబ్, నవీన్, ముబారక్ అలీ ఖాన్, ఖదిర్, బచ్చలి నరేష్, హైదర్ గోరి, అలీం సకిబ్, కట్ట వెంకటేష్,గంగా,షాద్ నగర్ క్రికెట్ క్లబ్ ఆర్గనైజర్స్ క్రికెట్ క్లబ్ అధ్యక్షులు రవితేజ్, క్రికెట్ క్లబ్ చీఫ్ ప్యాట్రన్ కబీర్, మొహమ్మద్, మతిన్, ఏజాజ్,శ్రీను మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు మండలం అయోధ్య పూర్ తండాలో ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్

- **క్రికెట్ టోర్నమెంట్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**
- **క్రీడలు క్రీడాకారుల మధ్య స్ఫూర్తిని నింపుతాయి**
- **క్రీడల వలన క్రీడాకారుల మధ్య సామాజిక అవగాహన పెంపొందుతుంది**
- **ఉమ్మడి పాలమూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/కొందుర్గు, జనవరి12:** విద్య వల్ల వినయం లభిస్తుంది, క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, క్రీడల వలన క్రీడాకారుల మధ్య సామాజిక అవగాహనతో పాటు క్రీడాకారులలో స్ఫూర్తి మెరుగవుతుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండలం అయోధ్యపూర్ తండాలో, అయోధ్యపూర్ తాండ ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన క్రీడాకారులు శారీరకంగా దృఢంగా తయారవుతారని మానసికంగా బలంగా అవుతారని క్రీడల వలన క్రీడాకారుల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని క్రీడాకారులందరూ తమ తమ క్రీడలను ఒక అలవాటుగా చేసుకొని క్రీడల పై ప్రేమను పెంచుకొని ఎలాంటి కక్షలకు తావివ్వకుండా క్రీడల్లో పాల్గొంటూ గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి వరకు ఎదగాలని క్రీడలను తమ భవిష్యత్తుకు శుభ సూచకంగా పరిగణిస్తూ ఉన్నత సాయికి చేరుకొని నియోజకవర్గానికి ఒక మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా క్రీడాకారులను కోరారు. క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి క్రీడాకారులతో పాటు కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ , కొందుర్గు జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, కొందుర్గు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు గోపాల్ నాయక్, శేఖర్, ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మాదేవ్పూర్ రవిందర్ రెడ్డి, మామిడి పల్లి ఎంపిటిసి కట్న మాదవి రవిందర్, బిఆర్ఎస్ యువ నాయకులు ప్రవీణ్, రాంరెడ్డి, శివ చారి, గుట్ట రాజు, అంజి, చింటు సుధీర్, మధు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ప్రారంభం

**• ప్రీమియర్ లీగ్లో పాల్గొన్న నాలుగు క్రికెట్ జట్లు • గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5ని ప్రారంభించిన PACS చైర్మన్ దామోదర్ రెడ్డి**

**తొలి అక్షరం/కొందుర్గు, జనవరి12:** రంగారెడ్డి జిల్లా,కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5కి ముఖ్యఅతిథిగా PACS చైర్మన్ చిట్టెం దామోదర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని క్రీడల వల్ల శరీర దారుఢ్యం పెరుగుతుందని క్రీడల వల్ల శరీరానికి వ్యాయామం జరుగుతుందని తద్వారా చాలా రకాల రోగాలకు దూరంగా ఉంటామని అన్నారు గంగన్నగూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 లో నాలుగు జట్లు పాల్గొంటున్నాయి ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శివారెడ్డి, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి, విక్రం రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, సత్యం రెడ్డి, సంజీవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి మరియు రాజు అలియాస్ రోహిత్ శర్మ , సంతోష్ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరి సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి12:** షాద్ నగర్ కుమ్మరి సంఘము క్యాలెండర్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. షాద్ నగర్ నియోజకవర్గం కుమ్మరి సంఘం అధ్యక్షులు శ్రీ నడి కూడా శ్రీశైలం అధ్యక్షతన జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుగుతున్నటువంటి ఈ యొక్క క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేస్తున్నటువంటి మన ప్రియతమ నేత వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రోజు రోజుకు సమాజంలో ఎంబీసీ కులాల ఆదరణ తక్కువ అవుతున్న తరుణంలో ఈ యొక్క వెనకబడిన కులాల అభివృద్ధి కోసం తోడ్పడాలని ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. అదేవిధంగా కుమ్మరుల అభివృద్ధి కోసం మట్టి పాత్రలు తయారు చేసుకోవడానికి కొంత స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. గత శాసనసభ ఎన్నికల లో కుమ్మరులు శంకరన్న గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి ఆయనకు అండగా ఉండి ఆయన గెలుపులో పాలుపంచుకున్నందుకు కుమ్మరి బంధువులందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. మునుముందు రాబోయే రోజుల్లో కుమ్మరుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్, వీరన్న, తాలూకా అధ్యక్షులు నడి కూడా శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్, శ్రీశైలం, వెంకటయ్య, కృష్ణ, రాపోలు వెంకటేష్, పెంజర్ల రమేష్, దూసకల్ రమేష్, కృష్ణయ్య, సాయిబాబు, వెంకటయ్య, ఆంజనేయులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వం, తిరుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ముబారక్, పురుషోత్తం, జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి లింగగిరి చెన్నకేశవ స్వామి జాతర ప్రారంభం





**తొలిఅక్షరం/చెన్నారావుపేట, జనవరి 13:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యింది పచ్చని మాగానులు ప్రకృతి అందాల నడుమ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర భోగి,సంక్రాంతి,మరియు కనుమ ఇలా మూడు రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో కోలాటాలు,జడ కొప్పుల, మరియు ఎద్దుల బండి ప్రబలతో ప్రకృతి వైభోపేతంగా నిర్వహించడం జరుగుతుంది. అయితేసంక్రాంతి పండుగను జాతరగా ప్రతిఏటా ఆలయ కమిటీ మరియు సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.కానీ ప్రస్తుతం సర్పంచు లేని కారణంగా ఈసారి మాజీ సర్పంచి మాదారపు భాస్కర్,గ్రామపంచాయతీ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అందరూ కలిసి,సంయుక్తంగా ఈసారి పండుగను నిర్వహించడం జరుగుతుంది. అయితే ఈ యొక్క పండగ ప్రతి జనవరి 13 గోదాదేవి కళ్యాణం,14 సంక్రాంతి జాతర,15 కనుమ ఊరేగింపు తో ముగుస్తుంది.అయితే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని వీక్షించుటకు లింగగిరి చుట్టుప్రక్కల గ్రామస్తుల తోపాటుదూర ప్రాంతాల గ్రామాల ప్రజలు కూడా తండోప తండాలుగావచ్చే భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది.

# జాతీయ యువజన దినోత్సవం వివేకానంద స్ఫూర్తి: గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి12:** నల్లబెల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలోనల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. .యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.స్వామి వివేకానంద భారతదేశం గర్వపడే గొప్ప తత్వవేత్త మరియు ఆధ్యాత్మిక నాయకుడు.ప్రశ్నించే స్వభావం, జ్ఞానం తెలుసుకోవాలనే ఆసక్తి ఆయనను ప్రత్యేక వ్యక్తిగా తీర్చిదిద్దాయి అన్నారు.''స్వామిజీ 'యువతే దేశ భవిష్యత్తు'అనే నమ్మకంతోయువతను ప్రేరేపించారు.ఆయన జీవితంలో పాటించిన ఆదర్శాలు,ఉపదేశాలు నేటికీ కోట్లాది మందికి మార్గదర్శకం గానిలుస్తున్నాయి"అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్,బీజేపీ జిల్లా కార్యదర్శులు తడుక అశోక్ గౌడ్,గుడిపూడి రాధాకృష్ణ,పార్లమెంట్ కో-కన్వీనర్ జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,పెరుమాండ్ల కోటి,వల్లే పార్వతలు,ఈర్ల నాగరాజు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు విగ్నేష్ గౌడ్,గుగ్రపు నరేష్,ఊటుకూరి చిరంజీవి,గుగులోతు తిరుపతి,దికొండ సునీల్,మురికి మనోహర్,కొండ్లె రమేష్,చుక్క శ్రీకాంత్,గుగులోతు రాందాన్,కామెర పాపయ్య,నాగరాజు, రాజేందర్,అంసింగ్,నవీన్,హరీష్,లోకేష్,బోట్ల ప్రతాప్,తడుక బీమ్, నాగపూరి సాగర్,బుచ్చిరెడ్డి, ఆవునురి భరత్,సిద్దు,సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రికు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నాగర్ కర్నూల్ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క వెళ్తున్న సందర్భంగా కేశంపేట్ రోడ్ బైపాస్ ముఖ్య కూడలిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

# మధురానగర్‌లో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



**తొలి అక్షరం/గంగాధర, జనవరి 12 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ ( పత్తి కుంట పల్లి )లో శ్రీ కోదండ రామ చంద్ర స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిపినారు ఇట్టి కార్యక్రమానికి ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు అర్చకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి ఓడిబియ్యం పట్టు వస్త్రములు సమర్పించినారు తదనంతరము తీర్థ ప్రసాదం తీసుకొని అన్న ప్రసాదంలో పాల్గొన్నారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజనధి కార్యక్రమాలు చేసి ముగించినారు.

# ఆర్థిక సహాయం అందించిన పాఠశాల మిత్రులు



**తొలి అక్షరం/వరంగల్, జనవరి 12 :** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్య రీత్యా లడే రాజు మృతి చెందారు. ఇతనికి ఇద్దరు పిల్లలు కాగా 2002 (బ్యాచ్) పదవ తరగతి పాఠశాల మిత్రులు కలసి ఇతని కుటుం బంలో పాప పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో 50 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్, సుమన్, రవి, తిరుపతి కృష్ణవేణి, బాబు, కట్టయ్య, చిన్న రాజు, కృష్ణ, విశ్వనాథ్, వి. రవి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ మండల నాయకులు

**తొలి అక్షరం/చిట్యాల, జనవరి 12:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో పర్లపెల్లి రవి గారి తండ్రి క్రీ శే పర్లపెల్లి రాజపోషయ్య మరియు సి ఆర్ పల్లి వాస్తవ్యులు గుడెపు సంపత్ ఇటివల మరణించిగా వారి దశ,దిన కార్యక్రమంలో పాల్గొన్న చిట్యాల మాజీ ZPTC గొర్రె సాగర్ , మరియు మండల అధ్యక్షులు అల్లం రవీందర్ వారి వెంట మండల నాయకులు మడికొండ రవీందర్ రావ్, రమణా చారీ, నవాబుపేట గ్రామ నాయకులు సాద రాజు, వలబోజు నరేష్, మహ్మద్ రఫీ, పప్పు శీను, అమనగంటి శ్రీకాంత్, సాధ రాజేష్,దేవునూరి మనోహర్,పప్పు సాగర్, చింతనిప్పుల ఏశ్వంత్, ఇస్సంపెల్లి రాములు, పర్లపెళ్ళి సాంబ య్య, చెరిపెల్లి దేవేందర్, కలువల సురేష్,పర్లపెల్లి రాజు, పర్లపెల్లి భద్రయ్య సి ఆర్ పల్లి అద్యక్షులు వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసిటిఓలకు వెంటనే గజిటెడ్ హెూదా ఇవ్వండి..

**• మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన సీఎం రేవంత్ రెడ్డి సి ఎస్ శాంతా కుమారిలకు విజ్ఞప్తి...**



**తొలి అక్షరం/కరీంనగర్, జనవరి 12:** ఆదివారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తేదీ 23-2-2017 రోజు అప్పటి వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఏ అనిల్ కుమార్ మరియు రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ మిశ్రాకు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన ఈ శాఖలో పనిచేస్తున్న ఏ సిటీ ఓ లకు గజిటెడ్ హెూదా వెంటనే కల్పించండి అని సంఘం పక్షాన లేఖలు ఇవ్వగా దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు గజిటెడ్ హెూదా కల్పించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మొదటి పి ఆర్ సి కమిషన్ రికమండేషన్ చేయటం జరిగింది, మళ్లీ రెండో పి ఆర్ సి కమిషన్ గతంలోనే రికమండేషన్ చేయటం జరిగింది, కనుక దీనిని వెంటనే అమలు చేయండి అని లేఖ రాయడం జరిగింది, జే ఏ డి సర్వీసెస్ రికమండేషన్ చేయటం జరిగింది, ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఖజానాపై ఎటువంటి భారం పడదు అని వారు కూడా ఏ సి టి ఓ లకు గజిటెడ్ హెూదా ఇవ్వండి అని తెలియజేశారు, మళ్లీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ కూడా ఒక లేఖలో గ్రూప్2లో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని వాణిజ్య పనుల శాఖలో ఏ సిటీ ఓ గా భర్తీ చేయడం జరుగుతుంది, తక్కువ మార్కులు వచ్చినవారు కోపరేటివ్ రిజిస్టర్ సబ్ రిజిస్టర్ ఎస్ టి ఓ డిప్యూటీ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇలాంటి వారిని ఆ శాఖలలో భర్తీ చేయటం జరిగింది, ఇప్పుడు ఒక వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు గజిటెడ్ హెూదా రాక ఈ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఏసీటీ ఓలు నాన్ గజిటెడ్ గా ఉన్నారు మిగిలిన శాఖలలో గ్రూప్ టు ద్వారా నియామకమైన డిప్యూటీ తాసిల్దార్ ఎస్ టి ఓ కోపరేటివ్ రిజిస్టర్ సబ్ రిజిస్టార్ మున్సిపల్ కమిషనర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరు అందరూ గజిటెడ్ హెూదాలో ఆ శాఖలో కొనసాగుతున్నారు గ్రూప్ టు ద్వారా నియామకమైన ఏ సి టి ఓ తప్ప మిగతా గ్రూప్ టు ద్వారా నియామకమైన అధికారులు గజిటెడ్ గా కొనసాగుతున్నారు ఇంత అన్యాయమా సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుండి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హెూదా జీవో నెంబర్ 212 ద్వారా ఏ సి టి ఓ గెజిటెడ్ హెూదా పొంది దాదాపు నాలుగు సంవత్సరాలు గడుస్తుంది, అదే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసిటిఓ లకు గెజిటెడ్ హెూదా ఇప్పటివరకు దక్కలేదు 8 సంవత్సరాల నుండి సుదీర్ఘమైన ప్రశాంత వాతావరణంలో పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ఉద్యోగ సోదరులు అందరూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మంత్రుల వద్ద పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు ఎమ్మెల్సీ ల వద్ద వెళ్లి మాకు ఇంత అన్యాయం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుంది కనుక మాకు న్యాయం చేయండి అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన వారికి లేఖలు ఇవ్వగా వారు వారి ఎమ్మెల్యేల లేఖలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు ఇవ్వడం జరిగింది, సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం నుండి చీఫ్ సెక్రటరీ శాంత కుమారి కార్యాలయానికి లేఖ వెళ్లింది అక్కడినుండి మళ్లీ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు వాణిజ్య పనుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రజ్వి వద్ద నుండి ఫైల్ ఫుట్ అప్ ఐ ఆర్థిక శాఖ అక్కడి నుండి జెడి సర్వీసెస్ అక్కడి నుండి మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ శాంత కుమారి కార్యాలయంలో ఏ సి టి ఓ లకు సంబంధించిన ఫైలు ఇప్పటివరకు పెండింగ్లో ఉంది ఈ ఒక్క ఫైల్ ను కదలి రావాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఇన్ని సంవత్సరాల నుండి ఓపికతో ఉన్న వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సిటీ ఓలకు గెజిటెడ్ హెూదా దక్కాలంటే ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి సిఎస్ శాంత కుమారిలకు విజ్ఞప్తి చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండుసార్లు శాసనసభ సమావేశాలలో మజ్లీస్ పార్టీ శాసనసభ పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నించడం జరిగింది, అప్పటి ప్రభుత్వం కూడా ఏ సి టి ఓ లో న్యాయం దక్కలేదు తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం క్రితం ఏర్పాటైన మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదటి శాసనసభ లో కూడా మజ్లీస్ పార్టీ శాసన పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నించడం జరిగింది, ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు న్యాయం జరగలేదు అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ శాసన సభ్యుల వద్దకు వెళ్లి వారికి మా వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు న్యాయం జరగడానికి మీ వంతు కృషి చేయాలని వారిని అడగడంతోనే మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ తోపాటు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు బిజెపి పార్టీ శాసన పక్ష నాయకులు అల్లాటి మహేశ్వర్ రెడ్డి, సిపిఐ శాసన పక్ష నాయకుడు కొనమని సాంబశివరావు, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు జి వెంకట్ స్వామి, జి వినోద్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి తో పాటు ఎంతోమంది శాసనసభ్యులు లేఖలు ఇచ్చినప్పటికి కూడా ఈ సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాకపోవటం చాలా బాధాకరమైన విషయమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీఓలకు వెంటనే గజిటెడ్ హెూదా ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారిలకు విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

# అవగాహన రాహిత్యమే విమర్శలకు కారణం..

**• నన్ను,పార్టీని విమర్శించే స్థాయి వారిది కాదు..**

**• పునరావృతమైతే సహించేది లేదు..**

**• సొసైటీ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి..**



**తొలి అక్షరం/బయ్యారం,జనవరి 12:** మండలంలో గత కొన్ని రోజులుగా పార్టీ పేరు చెప్పుకొని, నేతలం అని చెప్పుకుంటూ పార్టీ పరువును తీయడమే కాకుండా సంబంధం లేని విషయంలో నన్ను విమర్శించడం అవగాహన రాహిత్యమేనని బయ్యారం సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరుల సమావేశంలో పి సి డబ్ల్యూ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు బదులుగా మండలంలోని బాలాజీ పేట అంశంపై మూల మధుకర్ రెడ్డి స్పందిస్తూ బాలాజీ పేటలో డ్వాక్రాకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీని లాగ వద్దనీ,గ్రామంలో డ్వాక్రా, స్త్రీ నిధి ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీపై , నాపై విమర్శలు చేయడం విడ్డూరమని, తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వారు అక్కడే పరిష్కరించు కోవాలని, దానిని పార్టీకి అనువదించ వద్దని సూచించారు. విమర్శలకు ఓ హద్దు ఉంటుందని నేను మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేల సహకారం తీసుకొని ఎంత వీలైతే అంత మండలానికి నిధులు కానీ, అభివృద్ధి కార్యక్రమాలు కానీ తీసుకొస్తున్నానని తెలిపారు. అవకాశ వాదంతో పార్టీలు మారినంత మాత్రాన సరిపోదని ఆ వ్యక్తులు ఆ గ్రామానికి ఎంత వరకు ఆ గ్రామ అభివృద్ధికి ఏమి చేశారన్నదే ముఖ్యమని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందని, అధికారులు చేయవలసిన చర్యలు ఆ ప్రాంత సమస్యలపై చేస్తున్నారని, తప్పులు పొరపాట్లు చేస్తే సరిదిద్దు కోవచ్చని, కానీ ఇదే అదుననీ చూసి ఎదుటి వారి మీద బురద చలితే సహించరని అన్నారు. వీలైనంత వరకు మండలంలోని ఆయా గ్రామాలలో సమస్యలు వస్తే అక్కడే సమస్యలకు పరిష్కారం చూపగలిగే శక్తి, వ్యక్తిత్వం ఉండాలని అది వదిలి పెట్టి ఆ సమస్యలపై సంబంధం లేని నాపై విమర్శలు చేసే స్థాయి వారికి లేదని, ఇదే పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏదో ఒక సాకును అడ్డం పెట్టుకొని సమస్యను సృష్టించే వారిని పార్టీ ఉపేక్షించదని, క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకనైనా వారి విధానాలు మారకపోతే ప్రజలలో వ్యతిరేకత తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్, భూక్య ప్రవీణ్ నాయక్, వెంకటపతి,సురేష్ తదితరులు ఉన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**• తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు వివేక్, నరేశ్ ,రాజేశ్**

**తొలి అక్షరం/కరీంనగర్, జనవరి 12:** తిమ్మాపూర్: క్రీడలతో శారీక దారుఢ్యం, పోటీతత?్వం, స్నేహభావం పె పెంపొందుతాయని తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు తాంద్ర వివేక్, నరేశ్, రాజేశ్ లు అన్నారు. మహాత్మా నగర్ పంచాయతీ పరిధిలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో పోలీస్ అండ్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆదివారం నిర్వహించారు. శ్రీ చైతన్యకళాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి ప్రెస్ టీం కెప్టెన్ బత్తుల రాకేష్, పోలీసు టీం కెప్టెన్ నరేశ్‌ను ఆహ్వానించి టాస్ వేశారు.. రెండు మ్యాచ్‌లలో టాస్ గెలిచిన ప్రెస్ టీం మొదటగా బ్యాటింగ్ చేసి రెండు మ్యాచ్ ల్లో పోలీసు టీంపై విజయం సాధించింది. ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు వివేక్, నరేష్,రాజేష్ మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి దోహదపడతాయని, క్రీడా నైపుణ్యంపై అవగాహన కల్పించడం కోసమే పోలీస్ టీం, ప్రెస్ టీంలు క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించామని తెలిపారు. ఇరుజట్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయని తెలిపారు. గెలిచిన ప్రెస్ టీంను అభినందించారు.



# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**తొలి అక్షరం/కరీంనగర్, జనవరి 12:** గన్నేరువరం మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నీకేష్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతతోనే సాధ్యమని ఏ దేశంలో అయినా యువతే ఆ దేశానికి ప్రతిభ అని ప్రపంచ దేశాలకు సాటి చెప్పినా గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఈకార్యక్రమంలో ఏలేటి చంద్రారెడ్డి, అటికం రామచంద్రం, కూన మహేష్, పుల్లెల రాములు, కొలుపుల వేణు, కాంతల రాజిరెడ్డి, పంబాల రాజశేఖర్, కుర్ర హరీష్, సురేందర్ రెడ్డి, బోయిని అభిషేక్, కూన ప్రశాంత్, కొంకటి సాయి గణేష్, బోయిని హరీష్, ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# ఐ.న్యూస్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు



**తొలి అక్షరం/చిట్యాల, జనవరి 12:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐ.న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...ఐ న్యూస్‌కు ఒక చరిత్ర ఉందని వాస్తవాలను బయటికి తీయడం ప్రజా సమస్యలను బయటికి తీసి సమాజానికి తెలియజేసే ఐ న్యూస్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ..ఇంకా ఐ న్యూస్ ప్రజా సమస్యలు వేలికితీస్తూ అవినీతి అక్రమాలను బయటికి తీసి ప్రజల పక్షాన ఐ న్యూస్ నిలిచి అబివృద్ధి చెందాలని అన్నారు.అలాగే ఐ న్యూస్ ప్రేక్షకులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ గోధ రంగనాథుల తిరుకళ్యాణ మహెూత్సవం



**తొలి అక్షరం/కరీంనగర్, 12జనవరి:** తిమ్మాపూర్: శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయం మహాత్మా నగర్ లో గత నెల 16 వ తేది నుండి ప్రారంభమైన ధనుర్మాస వ్రత మహెూత్స వాలలో భాగంగా ఆదివారం 28 వ రోజున ప్రభాత సమయంలో తిరుప్పావై పాశురాల ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 11:30 నుండి మంచి ముత్యాల తలంబ్రాల తో శ్రీ గోధారంగనాథుల తిరు కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి వెంకటాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో అర్చకులు వెంకట రమణ, హర్ష వర్ధన్, సాయి అభిలాష్ లచె నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మొదట విష్వక్సేన ఆరాధన,స్వస్తి పుణ్యాహవాచనం,రక్షాబంధనం, ఋత్విగ్వరణం, కన్యాదానం,మాంగల్య ధారణ మంచి ముత్యాల తలంబ్రాల కార్యక్రమం నిత్య సుదర్శన నరసింహ మూల మంత్ర హెూమము, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి తదనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కళ్యాణ మహెూత్సవం లో 48 జంటలు కన్యాదాత లుగా పాల్గొన్నారు, దేవాలయ కమిటీ వారు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు, దేవాలయ అధ్యక్షులు ఇనుకొండ్ నాగేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కోశాది కారి పెండ్యాల కొండలరెడ్డి,మాజి సర్పంచ్ శ్రీమతి జక్కని స్వరూప రవీందర్,మాజి జడ్పీటీసీ ఉల్లెంగల పద్మ ఏకానందం మాజి వైస్ ఎం పిపి పొన్నాల భూలక్ష్మీ సంపత్, మాజి ఉపసర్పచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మడుపు అనంతరెడ్డి గుంటుకు కనకయ్య, సింగిరెడ్డి ఎల్లారెడ్డి,గూడ కమలాకర్,ఎర్రం సాగర్, తక్కిటి లింగారెడ్డి, పెండ్యాల సదాశివ రెడ్డి,రామకృష్ణ రెడ్డి, ఎంద్ర బాలరాజు,పాశం మురళీ కనకరాజు,మయూరి శ్రీనివాస్ కరీంనగర్ తిమ్మాపూర్, మండలములకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...

**తొలి అక్షరం/పెద్దపల్లి:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ మీటింగ్ హాల్లో జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత అంజి వర్మ, జిల్లా వ్యాయామ విద్య అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్, డి రమేష్ ,వివిధ సంఘాల నాయకులు యువతీ యువకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి .శంకర్ గోదావరిఖని తదితరులు పాల్గొన్నారు.ఈనెల ఏడవ తారీఖున జరిగిన రాష్ట్రస్థాయి యూత్ ఫెస్టివల్ హైదరాబాద్ లో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.నేటి యువతీ యువకులు స్వామి వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకొని భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను అలాగే జాతి ఔన్నత్యం కొరకు పాటుపడాలని యువతి యువకులు మహనీయుల స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.